
# వ్యత్యాసం

రాణీ మోహనరావు



'రాజయ్య వచ్చేడు.... పంపమంటారా?' వినయంగా అన్న సెక్రటరీ మాట విన్న నాగరాజు... కొనగట్టిన చుట్టను పక్క ట్రేలో దులుపుతూ.... పంపమన్నట్లుగా తలూపేడు....

నాగరాజు— పేరుపొందిన ధనవంతుడు. ఆయన కెంత ఆస్తుందో లెక్క కట్టలేం— ఆయనకు కొన్ని కంపెనీల్లో పరోక్షంగా— మరి కొన్నింట్లో ప్రత్యక్షంగా షేర్లున్నాయ్. అవూళ్లో ఆరంతస్తుల మేడ కట్టిద్దామని ఆరేళ్లనుంచి ఆలోచిస్తున్నాడు. ఇప్పుడతనున్న భవంతి— అతని కంటికి భవంతిలా లేదు— కుటీరంలా వుంది.

సరిగ్గా నాల్నేళ్ళ క్రితం—

ఊరికి దూరంగా వున్న బంజరు భూమిని అతి తక్కువ ధర్లో కొనేసేడు. అప్పట్నించీ ఆ భూమి నలాగే ఎండకీ-వానకీ వొదిలేసేడు. అలా వొదిలేసిన ఆ స్థలంలో ఆరంతస్తుల మేడ కట్టాలనుకున్నాడు. అన్నీ కుదిరేయ్. ఆ మేడ దగ్గరుండి కట్టించాలంటే నాగరాజుకు క్షణం తీరికలేదు. నమ్మకమైన మనిషి కావాలి. బజార్లో డబ్బిస్తే కావల్సిన వస్తువులన్నీ దొరుకుతాయ్. కాని- నమ్మకంవున్న మనిషి— నీతి- తల్లి-దండ్రులు దొరకరని నాగరాజుకు బాగా తెల్సు.

'మరి తన పనెలా పూర్తవ్వాలి?' అని దీర్ఘంగా ఆలోచించేడు నాగరాజు. అలా ఆలోచిస్తున్న అతని మెదడులో ఓ మెరుపు మెరిసింది. రాజయ్య— జ్ఞాపకం వచ్చేడు. ఆలస్యం చేస్తే అమృతం విషమౌతుందని గ్రహించి— రాజయ్యని రమ్మని కబురు చేసేడు—

—రాజయ్య వచ్చేడు. ఆ మాట విన్న నాగరాజు- నాగస్వరం విన్న పాములా (సంతోషంగా) వూగిపోయేడు.

* * *

'రాజయ్యా— నువ్వు కూర్చోవాల్సిన చోటక్కడకాదు ఇక్కడ...' అని తన పక్కనే చోటు చూపించేడు.

రాజయ్య సోఫాలో ముడుచుకొని కూర్చుండిపోయేడు.

'కాఫీ తీసుకో'— అని పొగలు కక్కుతున్న కాఫీ అందించేడు నాగరాజు.

కాఫీని ఆబగా అమృతంలా తాగుతున్నాడు రాజయ్య.

'రమ్మని కెలకరెందుకట—' కాఫీ కప్పును జాగ్రత్తగా టీపాయ్ మీదుంచుతూ అన్నాడు రాజయ్య.

'అవును నీతో పనుంది... నువ్విప్పుడేం చేస్తున్నావ్?'

నాగరాజు అడిగిన ప్రశ్నకు— రాజయ్య తన కుటుంబ గాథంతా చెప్పి 'మీ దగ్గరేదేనా పనుంటే చూడండి.' ప్రాధేయంగా అన్నాడు రాజయ్య.

తను పనుంది చేస్తావా? అని అడగకుండానే— రాజయ్యే తనను పనిమ్మని కోరేడు— నాగరాజులో ఏర్పడిన సంతోషం పైకి కన్పించకుండా—

'రావయ్యా— రెణ్ణెల్లో మేడ కట్టడం మొదలు పెడ్తాను. యీ వయస్సులో కూలి పనివ్వడం భావ్యం కాదు. పనివాళ్ళ మీద పెత్తనం చేస్తుందువుగాని' నాగరాజు హామీ యిచ్చేడు.

సోఫాలోంచి రాజయ్య లేచి వినయంగా నమస్కరించి వెళ్ళిపోయేడు.

* * *

'తమరీసారి క్షమించండి' దీనంగా అన్నాడు సోములు.

'సరే. నువ్వు బాధ పడుతున్నావ్ కనక వుద్యోగం లోంచి తీసెయ్యకుండా వొదిలేస్తున్నా... దొంగతనం అంటే నాకు వొళ్ళు మంట. మీవాడు దొంగతనం చేస్తుంటే నాకు దొరికేడు— ఈసారి వొదిలేస్తున్నా— ఈ రోజు నుంచి మా యింట్లో వుంచను. మా ఫ్యాక్టరీకి మార్చేస్తున్నా...' అన్నాడు రాజయ్య.


'అట్టాగే బాబు' వెళ్ళిపోయేడు సోములు.

'ఓడలు బళ్ళౌతాయ్— బళ్ళు ఓడలౌతాయ్—' అన్న సామెత నాగరాజు — రాజయ్యల విషయంలో నిజమైంది. నాగరాజు అనతి కాలంలో తెలివి వల్ల ధనవంతుడయేడు. రాజయ్య పరిస్థితి తారుమారైంది. నాగరాజు ఆ వూళ్ళో ధనవంతుల జాబితాలోకి చేరేడు అతనాస్తి పాల పొంగులా రోజు రోజుకు హెచ్చింది

* * *

రామదాసి యింట్లో గడియారం పదిగంటలు కొట్టింది. ఆలోచనల్లో మునిగి తేలుతున్న నాగరాజు తేరుకొని తనొళ్ళి

# ధర్మ పథం



బులుసు వేంకట రమణయ్య

## నిజమైన సౌఖ్యం

"మీకేమండి! మీరు మహారాజులు! ఏ లోపం లేదు. నివాసానికి అందమైన - సమస్త సదుపాయాలతోను కూడి ఉన్న యిల్లు; ఖర్చు పెట్టేందుకు కావలసినంత ధనం, పని పాటులు చెయ్యడానికి చెప్పచేతల్లో ఉన్న బలగం, రెండు చేతులా సంపాదిస్తున్న కొడుకులు.- మీ కెట్టి సుఖానికీ లోపం లేదు. మీ రెంతో అదృష్టవంతులు!" అని ఎట్టి లోపమూ లేని తన్ను చూసి, యితరులు అంటూ వుంటే అటి సౌకర్యాలు గల వ్యక్తి మురిసి పోవచ్చు. నిజమే! అతడు ఎంతో అదృష్టవంతుడుగా కనబడవచ్చు.

కాని అతనికి కలిగే యీ సౌఖ్యం బయటి వస్తువుల మూలంగ కలిగినదే! వయి వాటికి అలవాటు పడిన వ్యక్తికి- ఆ తర్వాత వాటిలో ఏ ఒక్కటి లోపించినా అతడు కుంగిపోతాడు. సంతోషం పటా పంచలవుతుంది. దీంతో బలహీనత ఏర్పడు తుంది. కదలలేని స్థితి కూడా సంభవించ వచ్చును. బాహిరమైన సౌఖ్యం తాత్కాలిక మనీ, క్షణభంగురమనీ అప్పుడుగాని బోధ పడదు.

చాలా ఏళ్ళ కిందటి మాట! ఒక సుప్రసిద్ధ కవి వ్రాసిన రసవంతమైన పద్యాలు- తమ కుటుంబాన్ని గురించినవి చదివి "కవులలోను, పండితుల్లోనూ ఇలాటి అదృష్టవంతులు ఉంటారా?" అని ఆయనను మనస్సులోనే అభినందించాను. మరి కొద్ది ఏళ్ళకు అన్ని ఆశలూ పెట్టుకున్న కుమారుడు మరణించగా, దుఃఖ సముద్రంలో మునిగి ఆయన వ్రాసిన పద్యాలు చింతో పరితాపన్ని. జాలిని కల్గించాయి. వస్తువాటివల కలిగే ఆనందాన్ని యథార్థమని భ్రాంతి పడడం వల యీ తీరని దుఃఖం కలిగిందని అనుకున్నాను.

నిజమైన సౌఖ్యం మనకు ఇతర వస్తువుల మూలంగా లభించేది కాదు. అంతరంగికమైనదే యథార్థమైన సౌఖ్యం. బయట కానవచ్చే యితర పదార్థాలతో దానికి సంబంధం లేదు నిర్వికార స్థితిలో ఉన్నప్పుడే అది లభిస్తుంది. ఆ నిర్వికార స్థితిని పొందాలంటే ఇతర వస్తువులతోడి సంబంధం తగ్గించుకోడానికి యత్నించాలి. తామరాకు పై ఉన్న నీటి బిందువు వలె నిర్లిప్తత కలగాలి. అట్టి స్థితిలో కలిగే సౌఖ్యమే యథార్థమైనది.

---

## వ్యత్యాసం

...గా బాగుండదే అనుకున్నాడు. అసహనంగ సోఫాలో కదిలేడు.

'నాగరాజూ బాగున్నావా?' హాసం చేస్తూ అన్నాడు రామశాస్త్రి.

'మీ దయవల్ల బాగున్నా' వినమ్రంగా అన్నాడు నాగరాజా

'నా దయేంకాదు- అంతా ఆ లోకేశ్వరి దయ' కుడిచెయ్యి పైకెత్తుతూ అన్నాడు రామశాస్త్రి.

యిరువురి మధ్య కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా కదిలేయి

"నేను ఊరవతలున్న భూమిలో ఆరంత స్తుల మేడ కడ్దామని అనుకున్నా - అన్నీ సిద్ధంగా వున్నాయ్. యిప్పుడు కట్టడం ప్రారంభించాలి ముహూర్తం మీరు నిర్ణయిస్తే పని ప్రారంభిస్తాను. అందుకే మీ దగ్గర కొచ్చేను!" నాగరాజా చెప్పిందంతా విని రామశాస్త్రి లోపలకెళ్ళి పావుగంట తర్వాత వచ్చి 'నాగరాజా విధియా లక్ష్మివారం పుదయం (తెల వారగట్ల) మూడగా ఏభై నిమిషాలకు శంఖుస్థాపన- ముహూర్తం దివ్యంగా వుంది. నేనా టైముకు వస్తాను. శుభం-' రామశాస్త్రి అన్నాడు.

నాగరాజ సోఫాలోంచి లేచి పిల్చకాలర్ని జేబులోంచి ఓ కవరు తీసి టీపాయ్ మీదుంచి రామశాస్త్రికి నమస్కరించేడు.

*　　*　　*

రామశాస్త్రి ముహూర్తం గొప్పదా? లేక నాగరాజు డబ్బు గొప్పదా? అంటే చెప్పలేం ... కాని నాగరాజు మేడ కట్టడం ప్రారంభించిన లగాయితు రాత్రీ పగలూ- నిద్రని- తిండినీ మర్చిపోయి పనులు దగ్గరుండి చూస్తూ కూలీలచేత పన్జేయించేడు రాజయ్య.

*　　*　　*

'అంతా ఆ లోకేశ్వరీమాత దయ వచ్చే శుక్రవారం ఉదయం 8 గం. గృహప్రవేశం చెయ్యి- సత్యన్నారాయణ వ్రతం- అన్నదానం చెయ్యి నువ్విలాగే ప్రతి ఏటా నూతన గృహ ప్రవేశం చెయ్యాలి. శుభం భూయాత్' దీవిస్తూ అన్నాడు రామశాస్త్రి.

రామశాస్త్రి దీవనకు జవాబుగా నాగరాజా ఓ బరువైన కవరిచ్చి భక్తిగా నమస్కరించేడు ఏదో చిన్న కానుక.

'సంతోషం'- నాగరాజా- రేపు శని వారం మా పెద్దమ్మాయి పురిటి కొస్తూంది- పిల్లలవాణ్ణి- నాలాంటివాడికి రాబడికన్నా- ఖర్చెక్కువ. యీ విషయం నీకు తెలియుంది కాదు- యీ గండం నువ్వే గట్టెక్కించాలి.' అన్న రామశాస్త్రి మాటలకు-

'ఎంత అవసరం వుంటుంది?'

'ఓ రెండొందలైతే- కార్యం గట్టెక్కుతుంది.'

నాగరాజా మౌనంగా జేబులోంచి రెండొందలు తీసిచ్చేడు.

'మీ తృప్తి- ఆశీస్సులే నాకు శ్రీరామ రక్ష' అన్నాడు నాగరాజా.

*　　*　　*

అనుకున్న టైముకు అంతా వచ్చేరు. రాజధాని నుంచి భవనాల మంత్రి వచ్చి ఆరంతస్తుల మేడ ప్రారంభోత్సవం చేసేరు. వచ్చిన అతిథులంతా నాగరాజా మేడనీ- అతన్నీ పొగిడేరు. సుష్టుగా భోంచేసి వెళ్ళిపోయేరు. వాళ్ళ పొగడ్తలకు నాగరాజా పొంగిపోలేదు నాగరాజా ఇతర్ల పొగడ్తలకు పొంగిపోడు- తిట్లకు కృంగిపో . అన్నిటినీ

నిదానంగానే చూస్తాడు. ఏవరేమన్నా ఓ చిర్నవ్వు నవ్వుతాడు అదే అతన్లో వున్న ప్రత్యేకత.

రాత్రి పదైంది -

వచ్చిన వారంతా వెళి పోయేరు నాగరాజు వాలు కుర్చీలో పడుకుని చుట్ట కాలుస్తున్నాడు.

'రాజయ్య వచ్చేడు- పంప మంటారా' సెక్రటరీ అన్న మాట విని పంపమన్నట్టుగా తలూపేడు—నాగరాజు.

రాజయ్య వచ్చేడు.

'అంతా వెళ్లేరా ?' చుట్టపొగ గాల్లోకి వొదులుతూ అన్నాడు నాగరాజు.

'అంతా వెళ్లేరు- కూలీలకు యివ్వాల్సిన సొమ్మిచ్చి పంపేసాను బాబు' రాజయ్య మొహంలో ఆనందం తృప్తి కనపడుతున్నది.

'నీ శ్రమకి సంతోషంగా యిస్తున్నా తీసుకో' అని వందరూపాయలు ఇచ్చేడు నాగరాజు.

'బాబూ ఏదో బతికి చెడ్డాను - మీరు నా కొడుకు లాంటి వారు. మీ దగ్గర తల దాచుకుందామని వచ్చేను. మీరు మేడ కడుతున్నామని పని చూపించారు - నా చేతి మీదెన్నో ఇళ్లు- మేడలు కట్టేను - నా ఫ్యాక్టరీ ద్వారా ఎందరో బతికేరు. నా పరిస్థితివాడు మారింది. ఈ మేడ నాదనే ఉద్దేశంతో కట్టించేను- మొన్న మా అమ్మాయి పురిటి కొచ్చింది. ఆస్పత్రిలో డాక్టర్లు తనిఖీచేసి ఖరీదైన మందులు వాడమన్నారు— నా పరిస్థితి మీకు తెల్సు - మీరెలా అయినా యీ కష్టం గట్టెక్కించాలి.' అని ఆశగా అన్నాడు రాజయ్య.

'రాజయ్యా నువ్వు చెప్పిన విషయాలు యదార్థమే- నే కాదనను. నీ కష్టం గుర్తించని నీచుణ్ని కాను. అందుకే నీకు రావల్సినసొమ్ము దఫ దఫాలుగా యిచ్చేసేను. యింకేం యివ్వలేను (నువ్వు అంతో యింతో కూలీల దగ్గర సొమ్ము మినహాయించుకొనే వుంటావ్)' అని మనసులో అనుకొని తన బాధ్యత తీరిందన్నట్టుగా రాజయ్య వెంపు చూసేడు నాగరాజు.

రాజయ్య నాగరాజు వెంపు చూడకుండా వందరూపాయలు అయిష్టంగానే తీసుకున్నాడు.

* * *

ఆకాశం నిర్మలంగా వుంది—

వెన్నెల కాంతిలో చంద్రుడు వెండి కంచంలా మెరిసిపోతున్నాడు. రాజయ్య నాగరాజు మేడ దాటి రోడ్డు మీద కొచ్చేడు. నాగరాజు చేసిన పనికి (మోసానికి) రాజయ్య బాధపడ్లేదు. రాజయ్య మనస్సు కదలని సరస్సులా నిర్మలంగా వుంది. అనుభవాలు జీర్ణించుకున్న మునిలా నడుచుకుంటూ అలా వెళిపోయేడు రాజయ్య.


# స్వయం రక్షణ

[ లైసెన్సు అవసరములేదు ]

మిమ్ములను, మీ కుటుంబమును దొంగల నుండి మరియు క్రూర మృగముల నుండి రక్షించుటకు ఆరు గుండ్ల ఆటోమేటిక్ రివాల్వర్. దీని నుంచి వెలువడు మంటలు, పెద్ద ధ్వని శత్రువులకు భీతి కలిగించును.




గన్ బ్లాక్ రంగు ఖరీదు రు. 66—50. అసలైన లెదర్ కేసు మరియు 100 గుండ్లు ఉచితము. ప్యాకింగు మరియు పోస్టేజిలను అడ్వాన్సుగా రు. 8-50 మనియార్డరు ద్వారా పంపవలెను. అదనపు గుండ్లు 100 కు రు. 5.

**JAPAN SALES (AWP)**
Phapala Aligarh (U.P.)





## కుమారి టాబ్లెట్స్

[Registered]

తెలివైన స్త్రీలు తమ నెలసరి రోజులలో పెనుబాధను పడనవసరం లేదు. ఇది వారి ఆరోగ్యాన్ని సామాన్యంగా స్థిరపరచి ఆనందం కలుగజేయును. మెయిల్ రు. 7, ఫోర్టే రు. 10. కోరినవారికి వివరములు పంపబడును.

ఇంగ్లీషులో మాత్రమే వ్రాయుండి.

Mfrs: **SOLAR DRUG Co.,(A-I)**
9/3. C.T. Lane, CALCUTTA.40



## ఇంగ్లీష్

ఈ తప్పులు మీరు చేస్తారా?

వ్యాకరణం బాపతు గాని లేదా మీరు అనుకున్న అర్థంకాక ఇంకో అర్థం ఇచ్చే మాటలు వాడడం కాని. 8 వారాల శిక్షణ తరువాత మీలో మీకు తృప్తి కలగకపోతే మొత్తం కోర్స్ అదనపు డబ్బు లేకుండా మళ్ళీ చదవవచ్చు

**10 th Sept. 1979**

polycraft

30-3rd Floor, Opp. Hotel Emerald
Abids Shopping Centre
Hyderabad-500001.



## బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

## స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు: __________

విలాసము: __________

__________ PIN __________




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14.

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్.